సూర్య
www.suryaa.com
ఆదివారం
11 మే 2025



## మన్నూర్ సిఐ హెచ్చరికలు

**రాజంపేట, మేజర్ న్యూస్:** సోషల్ మీడియాలో బాధ్యతగా స్పందించాలని రాజంపేట మన్నూర్ సీఐ ఎస్ కులయప్ప శనివారం ఆయన ఓ ప్రకటన ద్వారా సూచించారు సున్నితమైన అంశాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే పోస్ట్ చేసే ముందు నిజా నిజాలు పరిశీలించాలని కోరారు. సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## ఓబులేశ్వర స్వామికి అభిషేకపూజలు

**సుండుపల్లె మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తిమ్మ సముద్రం పంచాయతీ బి రెడ్డివారిపల్లె... బింగివాండ్ల పల్లెల మధ్యలో వున్న ఓబులేసు కొండ వద్ద వున్న ఆలయంలో ఓబులేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు తిరునాళ్ళ ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం నుంచి ఆలయంలో ఓబు లేశ్వర స్వామి,ఆంజనేయ స్వామి విగ్రహాలకు ఆలయ పూజారి బాబు, భక్తులు అభిషేకాలు చేసి పూల మాలలతో అలంకరించారు.పూజారి బాబు భక్తుల పేరిట అర్చనలు చేసి స్వామి వార్ల దర్శనం తో పాటు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఆలయానికి వచ్చిన భక్తులకు శనివారం మధ్యాహ్నం అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు.రాత్రి భజనలు చేశారు.



# దేశ రక్షణ కోసం సైనికులకు శివుని అనుగ్రహం ఉండాలి,,

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** దేశ రక్షణకు, సైనికుల ధైర్యసాహసాలకు శివుని అనుగ్రహం కోసం ప్రత్యేక పూజ లు చయడం జరిగింది .భారతీయ సైనిక బలగాలు సురక్షితంగా ఉండాలని, ఉగ్రవాద దేశం పాకిస్తాన్ పై విజయం సాధించాలని దశం కోసం ధర్మం కోసం పోరాడే ప్రతి ఒక్కరి ఆ భగవంతుడు అసుసులు ఉండాలి అని పూజా లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ బందులు మరియు బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది.







## అసైన్డ్ భూములలో అడ్డగోలుగా పూరి స్టేషన్లు

(మొదటి పేజీ తరువాయి)



తర్వాత నాయకుల అండదండలు పరపతి ఉండడంతో ఈ భూములను కబ్జా చేయాలని ఉద్దేశంతో గతవారం రోజులు క్రితం కొందరు యంత్రాలుతో పనులు చేస్తుండగా రెవెన్యూ అధికారులు ఆపేసినట్లు కూడా తెలిసింది పైన తెలిపిన లబ్ధిదారులకు పది మందికి అర్హత కలిగిన అసైన్మెంట్ లబ్ధిదారులకు భూములు పంపిణీ చేయాలని 24-1-013 తారీకున డిఆర్ఓ ఆర్డర్ వేసి ఉప్పు పంపిణీ చేయాలని తెలిపినట్లు తెలుస్తోంది నెంబర్ WPNOR 1539/219 ఆర్డర్ నెంబరు ఆరు వారాలలోపు భూములు పంపిణీ చేయాలని ఆర్డర్ ఇవ్వడంతో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొంతమంది 23 24 డాక్యుమెంట్ ప్రకారం నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం డాక్యుమెంట్ నెంబర్ 1455 ద్వారా పుల్లంపేట రిజిస్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేయించి తెలుస్తోంది 26-9-016 సంవత్సరములు సుబ్బు అనే వ్యక్తి సూర్య అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయించినట్లు పిలుస్తోంది సర్వే నెంబర్ 27 37/4 మరియు 27 37/5 మరియు 27 38/6 మరియు 27 38a/6 ఒక్కో నెంబరు ఒకటిన్నర ఎకరా చొప్పున రిజిస్ట్రేషన్ చేసినట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు ఏది ఏమైనా అసైన్మెంట్ భూములు ఎలా రిజిస్ట్రేషన్ అవుతాయి వాటి మతలబ్బులు ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు నకిలీ మకిలి చేసి సర్వే నెంబర్లు వేరేది చూపించి అదే భూమిని కాల్ చేసేందుకు కంకణం కట్టుకు న్నట్లు విమర్శిస్తున్నారు ఏది ఏమైనా అసైన్మెంట్ భూములు అడ్డగోలుగా ఆక్రమణకు భూకబ్జాలకు పాల్పడుతూ అప్పనంగా ప్రభుత్వ భూములు కాజేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు అదేవిధంగా అసైన్మెంట్ భూములు ఇచ్చిన పదిమందికి భూములు అందేలా హైకోర్టు తీర్పు ఇచ్చిన బేకాతర చేస్తూ కోర్టును సైతం లెక్క చేయకుండా భూములు కట్ చేసేందుకు యంత్రాలతో కూడా ఉన్న సదివించేసినట్లు ఆరోపించారు కూలి లక్ష్మీదేవి అమరావతి ఉమాదేవి నాగమ్మ బాలమ్మ మరో ఆరుగురు కి భూములు అందేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని పేదవారికి న్యాయం చేయాలని అర్హత పొందిన లబ్ధిదారులు కోరుతున్నారు.





# భారత సైనికులకు దైవబలం తోడుండాలి

### - శనేశ్వరాలయం మరియు పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**రాజంపేట, మేజర్ న్యూస్:** భారత సైనికులకు దైవ బలం తోడు ఉండాలని,రాజంపేటలోని పోలి చెరువు కట్టమీద ఉన్న శనీశ్వర స్వామి ఆలయం, పంచముఖస్వామి ఆలయంలో భారతదేశ సైనికులు పాకిస్తాన్తో యుద్ధం చేస్తున్న సందర్భంలో వారికి దైవ బలం తోడుండాలని నేడు శని త్రయోదశి సందర్భంగా శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు తైలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పహాల్గాంలో తీవ్రవాదుల దాడి అనంతరం భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో మన సైనికులకు మన పౌరులకు దైవబలం తోడుండాలని వారికి మంచిశక్తిని ఇవ్వాలని యుద్ధంలో విజయవీరులుగా నిలవాలని ప్రత్యేకపూజలు నిర్వహించామని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పి మహేష్ స్థానిక ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శెట్టిగుంట దగ్గర జీపు బోల్తా, పలువురుకి గాయాలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో శెట్టి గుంట సమీపంలో శుక్రవారం మహారాష్ట్ర కు చెందిన జీపు తిరుపతి కి వెళుతుండగా బోల్తా పడింది. మహారాష్ట్ర నుంచి కుటుంబం తిరుమల దేవస్థానానికి దర్శనానికి వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. ఆ ఘటనలో జీపులో ప్రయాణిస్తున్న వారికి చిన్న చిన్న గాయాలు అయ్యాయి. స్థానికులువెంటనే 108 కి సమాచారం ఇవ్వడంతో క్షత గాత్రులను వైద్య పరీక్షలు కోసం ఆస్పత్రి కి తరలించారు.

## దేశం విజయం సాధించాలని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిజెపి మండల అధ్యక్షుడు రూపేష్ రెడ్డి



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు దగ్గర ఉన్న గౌరీ సిద్దేశ్వర స్వామి దేవాలయం లో మన భారతీయ సైనిక బలగాలు, దేశ ప్రజలు సురక్షితంగా ఉండాలని, ఉగ్రవాద దేశం పాకిస్తాన్ పై విజయం సాధించాలని దేశం కోసం ధర్మం కోసం పోరాడే ప్రతి ఒక్కరికి భగవంతుడు ఆశీస్సులు ఉండాలి అని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ , నియోజకవర్గం ఇంచార్జి గడ్డం చెంగల్ రాజు,మండల అధ్యక్షులు రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ శివయ్య కు ప్రత్యేక పూజాలు చయడం జరిగింది.

## తొలగించిన అన్నమయ్య విగ్రహాలను వెంటనే పునర్నిర్మానం చేపట్టాలి

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** తిరుమల దేవస్థానం లో తొలగించిన అన్నమయ్య విగ్రహం ఆంజనేయ స్వామి విగ్రహం వెంటనే పునర్మాణం చేపట్టాలని అన్నమయ్య జిల్లా జానపద భజన మండలి జిల్లా అధ్యక్షుడు సాంబశివ, ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య తెలియజేశారు. శనివారం ఒంటిమిట్టలో వారు విలేకరులతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తిరుమల దేవస్థానంలో అన్నమయ్య ఆంజనేయ స్వామి విగ్రహాలను తొలగించి నేటికీ వాటికి పునర్నిర్మానం చేపట్టలేదని ఇప్పటికైనా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ విషయంపై 12వ తేదీ సోమవారం భజన కోలాట కార్యక్రమం అనంతరం గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి ఒంటిమిట్ట ఈవోకు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకే శానిటేషన్ పనులు
### -కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ పనులను నిర్వహిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి నాగసుబ్బారెడ్డి తెలియజేశారు. మండలంలోని కొత్త మాధవరం భావన నారాయణస్వామి టెంపుల్ సమీపంలో శానిటేషన్ పనులను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు చెత్త చెదారం నిర్ణయించిన ప్రదేశాలను మాత్రమే వేయాలని ఎక్కడపడితే అక్కడ వేసి అపరిశుభ్రత చేయరాదని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని కోరారు. తడిచెత్త పొడి చెత్త వేరు చేసి నిర్ణయించిన ప్రదేశాల్లో ఉంచాలన్నారు ఈ కార్యక్రమంలో హరిత రాయబారులు పాల్గొన్నారు.



## బీజేపీ మండల అధ్యక్షులు రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, నియోజకవర్గం ఇంచార్జి గడ్డం చెంగల్ రాజు,మండల అధ్యక్షులు రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ శివయ్య కు ప్రత్యేక పూజాలు చేయడం జరిగింది,తరువాత గోబ్బురోపల్లి పంచాయతి లో అక్కమ్మగారి శంకరయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ 74237 రూపాయలు చెక్ ను వారి ఇంటి వద్దకు వెళ్లి ఇవ్వడం జరిగింది, అందుకు సీఎం నారా చంద్రబాబు నాయడు కి ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ పురందేశ్వరి కి, జిల్లా అధ్యక్షులు కి ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కృష్ణయ్య యాదవ్, తోట శ్రీనివాసులు, శ్రీనివాసులు, శంకరయ్య, వెంకటసుబ్బరెడ్డి, మాజీ సర్పంచ్ శేషయ్య, ఈశ్వరమ్మ,శివ, వెంకటేష్, సుబ్రహ్మణ్యం,నరసింహ, సురేష్ మరియు హిందూ బంధువులు,బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది.



## బోలో..జై జవాన్ ! జై భారత్ !
### -పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లా బకష్

**రాయచోటి, మేజర్ న్యూస్:** మన భారతీయ సైనికులు-ఇండియన్ ఆర్మీ పరిస్థితులను చూస్తే ఎవరైనా సరే కంట కన్నీరు పెట్టాల్సిందే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ అన్నారు. యుద్ధ సమయంలో మన భారత సైనికుడు ఎర్రటి ఎండ, కొండలో ఆకలితో తట్టుకోలేక రొట్టె ముక్కను తింటూ తడిగుడ్డతో నీళ్లు పీలుస్తూ జవాన్ సురేష్ శనివారం పంపిన వాట్సాప్ గ్రూప్ లో ఒక సన్నివేశాన్ని విలేకరులకు చూపిస్తూ బాధను వ్యక్తం చేశారు. మనకోసం, మన దేశం కోసం ఎంతటి ఇబ్బందినైనా సరే తట్టుకొని ఎదురు ఉండి పోరాడి ప్రాణాలు సైతం లెక్కచేయని సైనికులు మన భారత సైన్యము. ఇండియన్ ఆర్మీ అన్నారు. మన వారందరూ జై జవాన్! జై భారత్! అంటూ సెల్యూట్ చేయాలి అని చెప్పారు.



## విశ్వం కళాశాలలో ఫీనిక్స్ 2కె25 జాతీయ సింపోజియం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ (బీ.ఎస్.హెచ్) విభాగం ఆధ్వర్యంలో ఫీనిక్స్ 2కె25 అనే ఒక దిన జాతీయ సింపోజియాన్ని శనివారం మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థుల కోసం నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు. ఈ సింపోజియం సైన్స్ మరియు హ్యూమానిటీస్ రంగాలలో ఆధునిక ధోరణులు అనే ముఖ్య అంశాన్ని ప్రాతిపదికగా చేసుకొని,విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని,సృజనాత్మకతను మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించబడిందని బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ హెచ్ఓడి డా. సి. హెచ్ కళ్యాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టర్ ప్రెజెంటేషన్లు,గ్రూప్ డిస్కషన్లు, మరియు ఇంటరాక్టివ్ సెషన్లు ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు టీంగా మరియు వ్యక్తిగతంగా పోస్టర్లు రూపొందించి వాటి ద్వారా తాము అభివృద్ధి చేసుకున్న విశ్లేషణాత్మక నైపుణ్యాలు,సబ్జెక్టు పరిజ్ఞానం మరియు నూతన ఆలోచనా శక్తిని తెలియజేశారు. వివిధ అంశాలపై జరిగిన చర్చల్లో విద్యార్థులు తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరిచారు. ఇది వారిలో తార్కిక చింతన,పరిశోధనా దృష్టి, సాంకేతిక శైలి పెంపొందించడానికి తోడ్పడింది. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, తనదైన ఆలోచనల అభివృద్ధి,మరియు నాలెడ్జ్ షేరింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉగ్రవాద దేశం పాకిస్తాన్ నశించాలి

**రాజంపేట, మేజర్ న్యూస్:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న. పాకిస్తాన్ నశించాలి. వీర జవాన్ మురళి నాయక్ అమరహే, దేశం అంటే దీక్ష అంకితభావం భక్తి పట్టుదల. ఉన్న సైనికులు. మన దేశాన్ని మనల్ని కాపాడడం కోసం దేశ సరిహద్దుల్లో. తమ ప్రాణాల్ని తునప్రాయంగా బలి ఇచ్చిన వీర జవాన్ మురళి నాయక్ అమర్ రహే అని పిలుపునిచ్చిన. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాజంపేట నియోజకవర్గ అధ్యక్షులు గుల్జార్బాషా పిలుపునిచ్చారు.. ఆడవారి సింధూరాన్ని చెరిపివేసిన ఉగ్ర ముతాను. సింధూర ఆపరేషన్ లో. పాల్గొన్న సోఫియా ఖురేషి మరియు యోమిక సింగ్ అనే ఆడపడుచులను. యావత్ భారతదేశం కీర్తిస్తుందన్నారు. ఎంహెచ్పిఎస్. రాజంపేట సెక్రెటరీ. కడప అబ్దుల్ రజాక్. యువకులు. నరసింహ మరియు ప్రతాపరెడ్డి జి గురవయ్య. ఎస్ ఆకాష్. మరియు మన్నూరు సుబ్బయ్య. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి. సభ్యులు. %ం%.జానీ,,,%ూ%. జావిద్. మస్తాన్.,, జమాతే ఇస్లామీ హింద్ రాజంపేట. మాజీ అధ్యక్షులు. ఎస్ మొహిద్దిన్. పలువురు పాల్గొన్నారు. వీర జవాన్. మురళి నాయక్ కు నివాళు లర్పించారు. జై జవాన్,జై భారత్ ,పాకిస్తాన్ ముర్దాబాద్ అనే నినాదాలు చేశారు.




## రేషన్ కోసం "పరేషాన్"

**(మొదటి పేజీ తరువాయి)** సమయపాలన పాటించకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తుండడం, ఉదయం 12 గంటలైనా కొన్ని సచివాలయాలు తెరుచు కోకపోవడం, కొన్ని సచివాలయాల్లో సర్వర్లు మొరాయిస్తుండడం, మరికొన్నిచోట సంబంధిత అధికారులు లేకపోవడం ఇలా ఒకటేమిటి రేషన్ కోసం ప్రజలు పడుతున్న పరేషాన్ గురించి ప్రభుత్వం ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని పలువురు ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నారు.

# 70 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** 70 లక్షల రూపాయల వ్యయంతో బుడిగుంటపల్లి టూ దేశెట్టి పల్లి గ్రామం వరకు సిమెంట్ రోడ్ తారురోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రైల్వేకోడూరు మండలంలోని బుడుగుంటపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజలి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో లిరైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లి పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ ఇద్దరు నేతలకు హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల వ్యవధిలోనే నియోజకవర్గంలో సగానికి పైగా సిసి రోడ్ల పనులు పూర్తయ్యాయి. ప్రజల మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తూ, ఈ ఇద్దరు నాయకులు పనిచేస్తున్న విధానంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి సి.సి.రోడ్లు,మంచినీటిసదుపాయాలు,డ్రైనేజీవంటిమౌలిక సదుపాయాలను కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతాయని" తెలిపారు. ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మన నియోజకవర్గంలో సగానికి పైగా సిసిసి రోడ్లు పూర్తయ్యాయి. ఇది కేవలం ఒక ప్రారంభం మాత్రమే. మున్ముందు మరిన్ని పనులు జరుగుతాయి. ఈ ప్రయాణంలో రూపానంద రెడ్డి వంటి నాయకులు నాకు అండగా ఉండటం వల్లే మనం ఇంత వేగంగా ముందుకు సాగగలుగుతున్నాం. మీరు ఇచ్చిన ఆదరణతో రాబోయే రోజులలో మన నియోజకవర్గఅభివృద్ధి కోసం ఇంకా బాగా పనిచేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయుకులు, ప్రజలుపాల్గొన్నారు.



# పాడి రైతులకు సబ్సిడీ పశువుల దాణా పంపిణీ




**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు పశువైద్యశాలలో శనివారం తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాడి రైతుల కొరకు పశు సంరక్షణ శాఖ పశువులకు 50% సబ్సిడీతో ఏర్పాటు చేసిన పశువులదాణా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఊరులో రైతుల బాగుంటేనే రాజ్యం బాగుంటుంది అన్న వాక్యాన్ని కూటమి ప్రభుత్వం మరియు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గట్టిగా నమ్ముతారు అని ఆ విధంగానే మన రాష్ట్రంలో రైతులకు అధిక ప్రాధాన్యత కుటమి ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.అలాగే రాయితీపై పశువు దాన పశువుల కోసం ఆరోగ్య ఉత్పత్తి కాపాడడానికి రాయితీపై పశువులకు నాణ్యమైన సమీకృత దాన సరఫరా ఇస్తున్నామని తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులు అర్హులు అని 50 కిలోల దాణ సంచి రూ.1110 కాగా 50% రాయితీపై రైతు చెల్లించవలసింది కేవలం రూ.555 ఇలా మూడు నెలలకు విడతల వారీగా 450 కిలోలు ఇవ్వబడుతుందని తెలిపారు.నియోజకవర్గంలో వేసవికాలం సందర్భంగా అధిక ఉష్ణోగ్రత ఉంటుందని వర్షాలు లేక రైతులు పంటలు పెట్టి నష్టపోయే అవకాశం ఉందని అందుకుగాను ఈ కొద్దికాలం వ్యవసాయం మీద పెట్టే దృష్టి కొద్ది పాటు పశువు సంరక్షణ పైన ఉంచడం వలన రైతులు నష్టపోకుండా వారి జీవనం ఆవులు ద్వారా కొనసాగించవచ్చుని తెలిపారు.రైతులకు అనుగుణంగా వారి ఆవులు ఎల్లవేళలా సంరక్షణ రహితంగా ఉండేలా ఇప్పటికే కూటమి ప్రభుత్వం ద్వారా మన నియోజకవర్గంలో దాదాపు 1000 ఆవుల షెడ్లు మంజూరు చేసామని ఇకపై కూడా అవసరం ఉన్న రైతులకు ఆవుల షెడ్లు కోసం టీడీపీ కార్యాలయంకు వచ్చి దరఖాస్తులు ఇచ్చిన రైతులకు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.కళ్యాణ్ వెంకటేష్ ప్రాంతీయ వైద్యశాల బురకాయలకోట,పిటీఎం మండల పశువైద్యాధికారి డాక్టర్ విక్రమ్ రెడ్డి, ములకలచెరువు పశు వైద్యాధికారి డాక్టర్ బి. నివేదిత పశు వైద్య సిబ్బంది, టీడీపీ నాయకులు మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం ఎంబిఏ విద్యార్థులకు అకౌంటింగుపై ఒక్కరోజు సెమినార్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలోని ఎంబిఏ విభాగం ఆధ్వర్యంలో "అకౌంటింగ్"అనే అంశంపై శనివారం ఒక్కరోజు సెమినార్ ని ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ సెమినార్‌లో విద్యార్థులు వివిధ అకౌంటింగ్ సంబంధిత అంశాలపై పేపర్ ప్రెజెంటేషన్లు సమర్పించారు.ముఖ్యంగా ఫైనాన్షియల్ అకౌంటింగ్, మేనేజీరియల్ అకౌంటింగ్,కాస్ట్ అకౌంటింగ్,ఇంటర్నేషనల్ అకౌంటింగ్ ప్రమాణాలు,డిజిటల్ అకౌంటింగ్ టూల్స్ వంటి అంశాలపై విద్యార్థులు తమ పరిశోధనాత్మక ప్రణాళికలను వివరించారు.విద్యార్థుల ప్రెజెంటేషన్లు వాటి విషయావగాహన, విశ్లేషణాత్మక ధోరణి మరియు ప్రముఖ వ్యాపార సందర్భాలకు అన్వయించే రీతిలో ఉండటం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల్లో సాఫ్ట్ స్కిల్స్,అధికస్థాయి ఆలోచన శైలి, మరియు ప్రాక్టికల్ విజన్ ను ప్రోత్సహించేలా సెమినార్ సాగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ అకౌంటింగ్ అనేది ప్రతి మేనేజ్‌మెంట్ విద్యార్థికి మూలాధారం.విద్యార్థులు పుస్తకాల దాటి ప్రాక్టికల్ పరిజ్ఞానం వైపు అడుగులు వేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎంబీఏ హెచ్ఓడి డాక్టర్ జి.ఎల్. మీనాజ్,ఎంబీఏ అధ్యాపకులు మరియు ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

# మురళి నాయక్‌కు ఘన నివాళిఅర్పించిన ఎమ్మెల్యే ఆకేపాటి



**రాజంపేట, మేజర్‌న్యూస్:** జమ్మూ కాశ్మీర్‌లో భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత సైనికుడు మురళి నాయక్ అమరులు కావడంపై రాజంపేట వైసీపీ కార్యాలయంలో శనివారం ఆయన చిత్ర పటానికి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమం లో వైసీపీ జిల్లా అధ్యక్షుడు,స్థానిక ఎమ్మెల్యే ఆకేపాటి అమర నాథ రెడ్డి వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు. పాకిస్తాన్ వాళ్ళు మన మీద జరిపిన కాల్పుల్లో సైనికులుఅమరులుకావడంచాలా బాధాకరమని ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మకు వందనం కార్యక్రమం

– ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ సుజాత

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో శనివారం అమ్మకు వందనం అనే ప్రోగ్రాం ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించారు. అందులో భాగంగా గజ్జలకుంట అంగనవాడి కేంద్రం నందు సిడిపిఓ సుజాత అమ్మక వందనం కార్యక్రమానికి హాజరై పిల్లలకి,తల్లుల ద్వారా ఆశీర్వాదం అందించడం పిల్లల పెంపకం గురించి తల్లిదండ్రులలో మార్పు తీసుకురావాలని పిల్లల క్రమశిక్షణ విధానం అన్నింటిని తల్లులకు వివరించడం జరిగింది. ప్రీస్కూల్ పిల్లలందరూ కూడా అంగన్వాడీ కేంద్రానికి చేర్పించాలని వారికి తగిన ప్రీస్కూల్ మెటీరియల్స్ అంగన్వాడి కేంద్రాల్లో అందజేయడం జరిగింది.దాంతో పాటు పిపి1,పీపీ-2 బుక్స్,వర్క్ బుక్స్ అన్ని ఇచ్చి పిల్లలకి రాపించడం ఇవన్నీ అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతున్నాయని తల్లులకు వివరించారు.పిల్లల చేత అమ్మబొమ్మలు వేయించి అందులో రంగులతో తీర్చిదిద్దడం పిల్లల చేత చేయించడం జరిగింది.



# దేశభక్తిని చాటుకుంటున్న మనోహన్ నాయుడు,కమలమ్మ కుటుంబం

– ఇద్దరు కుమారులను దేశ రక్షణకు పంపిన తల్లిదండ్రులు – మనోహన్ నాయుడు,కమలమ్మ దంపతులపై ప్రశంసలు







**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** భారతదేశంపై బూర్లపల్లి కుటుంబం ప్రత్యేక మమకారం చాటుకుంటుంది.దేశ రక్షణ కోసం తన ఇద్దరు కుమారులైన బూర్లపల్లి హరికృష్ణ నాయుడు,బూర్లపల్లి పురుషోత్తమ నాయుడులని ఇద్దరినీ సైనికులుగా తీర్చిదిద్ది దేశరక్షణకు సరిహద్దులకు పంపారు.బి.కొత్తకోట మండలంలోని బావగారుపల్లికి చెందిన మనోహర్ నాయుడు,దంపతులు.ఈ సందర్భంగా శుక్రవారం మనోహర్ నాయుడు మాట్లాడుతూ దేశమంటే ప్రేమ ఒక్కటే ఉంటే చాలదని,బాధ్యత కూడా ఉండాలని భావించి నా బిడ్డలను దేశరక్షణ కోసం మిలిటరీలో పోరాడుతుండడం గర్వంగా ఉందన్నారు.ఒక కొడుకును నీకు చేదోడువాదోడుగా ఉంచుకొని ఉంటే బాగుండేదని కొందరు సలహా ఇచ్చారని,నాకు చేదోడు వాదోడుగా ఉండి నాకు సహాయ పడే దానికన్నా దేశం కోసం పనిచేస్తే చాలని భరతమాత రుణం తీర్చుకున్నట్లు అవుతుందని,నా బిడ్డలను దేశ రక్షణకి పంపించాలని గర్వంగా చెప్పుకుంటాననడం ఆయన అచంచలమైన దేశభక్తికి నిదర్శనమన్నారు.మనోహర్ నాయుడు భార్య కమలమ్మ మాట్లాడుతూ కన్నపేగు ఒకరినన్న దగ్గర ఉంచుకోవాలని ఉన్నా కూడా దేశం కోసం నా బిడ్డలు వెళ్లడమే సంతోషాన్నిస్తోందని తెలిపారు. ఇద్దరు కుమారులను దేశ రక్షణ కోసం సైన్యంలో చేర్పించిన ఆ తల్లిదండ్రులను ప్రజలంతా అభినందిస్తున్నారు.పెహల్గాం నందు అమాయకులైన పర్యాటకులను పట్టణ ఉగ్రవాదులను కొంతమందిం చేందుకు భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దిగ్విజయంగా జరుగుతోందన్నారు.భారత సైనికుల ధాటికి ఉగ్రవాదుల కోటలు బీటలు వారుతున్నాయని,శత్రుదేశం పాకిస్తాన్ వెన్నుల్లో వణుకు పుడుతోందని పుడుతుందన్నారు.ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతున్న ప్రతిఒక్కభారత సైనికుడికి సలాం చేస్తున్నామన్నారు. సైనికుల కష్టాన్ని దృష్టిలోఉంచుకొనిపౌరులంతాబాధ్యతగామెలగాలని హితవు పలికారు.

వీర జవాన్ మురళీనాయక్ త్యాగం వృధా కాదు : అమర జవాన్ కుటుంబానికి మనోహర్ నాయుడు పరామర్శ

వీర జవాన్ మురళీనాయక్ త్యాగం వృధా కాదని బి.కొత్తకోట మండలం బావగారుపల్లికి చెందిన మనోహర్ నాయుడు కుటుంబం పేర్కొంది. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకి వెళ్లి మురళి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు.తమ బిడ్డలను ఇద్దరినీ దేశ రక్షణ కోసం పంపించామని తెలిపారు.మురళి నాయక్ అమర్ రహే అంటూ నినాదాలు చేసి,భారతదేశం మురళి నాయక్ ని గుండెల్లో పెట్టుకుం టుందని మనోధైర్యాన్ని నింపారు.భారతదేశ ప్రజలందరూ మురళి నాయక్ తో పాటు అమరులైన వీర జవాన్లకు సలాం చేస్తున్నారన్నారు.



# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించండి



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని వాహనదారులు రోడ్డు భద్రత నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఏఎస్ఐ నజీర్ భాష సూచించారు. శనివారం ఆయన ఎస్సై లోకేష్ రెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె, మదనపల్లి ప్రధాన రహదారిలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాల రికార్డులు పరిశీలించి రికార్డులు లేని రోడ్డు భద్రత నియమాలు పాటించని వారిపై జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేని ప్రయాణంప్రాణాంతకమని, వాహన లైసెన్స్, రికార్డులు సక్రమంగా కలిగి ఉండాలని లేకపోతే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదుతో పాటు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది లక్ష్మినారాయణ, రాఘవేంద్ర, మణికంఠ లు ఉన్నారు.

# ఎన్నారైల ఆధ్వర్యంలో మినీ మహానాడు 2025 నందమూరి సినీ వజ్రోత్సవ పోస్టర్ విడుదల



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** కువైట్‌లోని సాల్మియా ప్రాంతంలో శుక్రవారం మినీ మహానాడు 2025 శ్రీ నందమూరి సినీ వజ్రోత్సవ పోస్టర్‌నిటిడిపి ఎన్నారైలు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కువైట్ టిడిపి ఎన్నారైలు మాట్లాడుతూ కుదరవల్లి సుధాకర్ గల్ఫ్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ వారి ఆధ్వర్యంలో మినీ మహానాడు 25 మరియు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలను మే నెల 16వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి బాయ్స్ స్కాట్ ఆడిటోరియం హావల్లి కువైట్ నందు ఘనంగా నిర్వహిం చదల్చునామని ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్యులు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గౌరవనీయులు శ్రీ చింతకాయల అయ్యప్ప పాత్రుడు, మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్, నారా రోహిత్, దుండి రాకేష్ ఆర్యవైశ్య కార్యదర్శి చైర్మన్, రవి రాధాకృష్ణ ఎన్నారై టిడిపి గల్ఫ్ కౌన్సిలర్, బండారు వంశీకృష్ణ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగర్ సింహ అనువారు ముఖ్యఅతిథులుగాహాజరవుతారని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి రామకృష్ణ ఆచారి సేవలు అమోఘం



– టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల శివరాం ప్రతాప్ కితాబు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి రామకృష్ణ ఆచారి సేవలు అమోఘమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మదనపల్లె నియో జకవర్గం పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్ పేర్కొన్నారు.శనివారం రామకృష్ణ ఆచారి పుట్టినరోజు వేడుకలు పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా గాజుల శివరాం ప్రతాప్,శ్రీకృష్ణ గ్రూప్స్ అధినేత శశిధర్ రావు,హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,దాదు తదితరులు కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గాజుల శివరాం ప్రతాప్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పచ్చిపాల రామకృష్ణ ఆచారి విశేష సేవలందించారని ఆయన సతీమణి తులసి 20వ వార్డు కౌన్సిలరుగా ప్రజలకు విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో సన్నిహితంగా ఉంటూ పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తూ తనవంతు పాత్ర పోషిస్తున్నారని కితాబునిచ్చారు. అహర్నిశలు పార్టీ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న రామకృష్ణ ఆచారి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.

# ఐసీడియస్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లులు దినోత్సవం

**కలికిరి మేజర్‌న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వాల్మీకిపురం పరిదిలోని కలికిరి మండలంలో తల్లుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలికిరి మేజర్ పంచాయతీ సచివాలయం 1 పరిధి లోని ఏఎన్ఆర్ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ అరుంధతి ఆధ్వర్యంలో, మేడుకుర్తి సెక్టార్ నడింపల్లి అంగన్వాడి సెంటర్ నందు సూపర్వైజర్ రెడ్డి సర్తాజ్ ఆధ్వర్యంలో తల్లుల దినోత్సవం సందర్భంగా తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్బంగా పిల్లల చేత వారి వారి తల్లులకు పాదాభివందనం చేయించి పిల్లలకు తల్లుల ఆశీర్వాదాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ రెడ్డి సర్తాజ్ అంగన్వాడి కార్యకర్తలు నాగరత్న , సుమలత గ్రామంలోని పిల్లలు మరియు తల్లులు పాల్గొన్నారు.



# శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో మహా శత్రుసంహార హెూమం

– హాజరైన పలు రాజకీయ పార్టీల ప్రముఖులు,ప్రజలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణం సీటీఎం రోడ్ నందు గల శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో ప్రజల తరపున భారత ప్రభుత్వం భారత సైన్యం తీవ్రవాదంపై పోరాటం చేస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వానికి భారత సైన్యానికి శక్తి సామర్థ్యాలు పెంపొందించాలని మహా శత్రు సంహార హెూమం నిర్వహించారు. పార్టీలకు,మతాలకు,కులాలకు అతీతంగా అందరూ కలిసి ఈ హెూమంలో పాల్గొని భారత సైన్యానికి శక్తి సామర్థ్యాలు ఆ దేవుడు ప్రసాదించాలని తీవ్రవాదులను,ఉగ్రవాదులను ప్రపంచ చిత్రపటంలో లేకుండా చేయాలని వేడుకున్నారు.ఈ హెూమంలో జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ రాందాస్ చౌదరి,బీజేపీ నాయకులు బండి ఆనంద్,మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,కంచర్ల చింటు,వరదారెడ్డి నారద రెడ్డి,జర్మన్ రాజు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని ప్రసాద్,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం,జిల్లా జాయింట్ సెక్రటరీ సనాఉల్లా,రూరల్ ఉపాధ్యక్షులు సువరపు చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి కావాలి రెడ్డెమ్మ,వరికోళ్ళ నాగరాజు,రూరల్ ప్రధాన కార్యదర్శి పవన్, శంకర, రాజారెడ్డి,పట్టణ సెక్రటరీ పద్మావతి, నాగవేణి,జనార్ధన్,మల్లికార్జున మదనపల్లి పుర ప్రజలు పాల్గొన్నారు.

# జానపద గేయాలు...జనజనరంజికాలు



**పీలేరు మేజర్‌న్యూస్ :** తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనైట్ హాల్ లో శనివారం జరిగిన " ప్రజా కళా వేదిక" తరపున డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ మరియు కల్చరల్ అఫైర్స్ వారి ఆధ్వర్యంలో "మన పల్లె జానపద జాతర" కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రముఖ కవి సీనియర్ జర్నలిస్టు అరవ జయపాల్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా వీరి పిలుపుమేరకు పీలేరుకి చెందిన జలకనూరి మురళీధర్ రాజు మాట్లాడుతూ జనపదం పల్లె ప్రజల నుండి పుట్టిందని, జానపద గీతాలు గ్రామీణ సంస్కృతిని వారి యొక్క భాషను వారి యొక్క అలవాట్లను బంధు సంబంధాలను చక్కగా తెలియజేస్తుందని ,పల్లె పాటలు ప్రజలను చైతన్యవంతులు చేస్తుందని అందుకే జానపద గేయాలు జనరంజికంగా ఉంటాయని తెలియజేస్తూ.. జానపద గేయాలలో తాను స్వయముగా రాసిన " గాజుల పాట"ను కమనీయంగా వినిపించారు. అలాగే విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు సరస్వతి శ్రీరాములు రాజు, విశ్రాంత మరియు రెవెన్యూ అధికారి వెంకటశేషయ్యలుకూడా జానపద గేయాలను ఆలపించారు. ఇందులకు గాను నిర్వాహకులు అరవ జయపాల్ ప్రజా కళావేదిక సభ్యులు వీరిని ఘనంగా శాలువా, ప్రశంసా పత్రము జ్ఞాపికతో వీరిని సత్కరించారు .

# మల్లెం హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలో రాయలసీమ విద్యార్థి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో రైల్వేకోడూరు విజయా హాస్పిటల్ వద్ద తీవ్రంగా గాయపడి తిరుపతిఅమరహాస్పిటల్‌లోచికిత్స పొందుతున్న కోడూరు నివాసి బాలగౌరి మురళి యాదవ్‌కిసుమారు5 లక్షలు ఖర్చు అవుతున్న కారణంగా విషయం తెలుసుకున్న ఆర్ ఎస్ పి ఎఫ్ కమిటీ 50,000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రాయలసీమ జోనల్ అధ్యక్షుడుమల్లెంహేమంత్ కుమార్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలుగంటి పరశురాం, పోలవరపు కిషోర్, విష్ణువర్ధన్, సూరిబాబు,మల్లెం శివ,చిన్న, భాష, కృష్ణ, పవన్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ మందగిరి శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కనుములోపల్లె గ్రామ సమీపాన వెలసిన శ్రీ శ్రీ శ్రీ మందగిరి శనీశ్వర స్వామికి శనివారంఉదయంశనిత్ర యోదశి కావడంతో భక్తులు తెల్లవారుజామునస్వామివారిని దర్శించుకుని తైలాభిషేకం చేశారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు సుబ్రహ్మణ్యం శర్మ, రామకృష్ణ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పామూరు భాను అనారోగ్యంతో మృతి

నివాళులర్పించిన వైయస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరుటౌన్‌గాండ్లవీధికి చెందిన పామూరు ధనంజయ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు కుమార్తె పామూరు భాను అనారోగ్యంతో మృతి ఆమె భౌతిక కాయానికి ఘన నివాళులర్పిస్తున్న కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజరెడ్డి , కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, రాఘవరాజుపురం సర్పంచ్ ఆర్ వి రమణ వెంకటరెడ్డి పల్లి సర్పంచ్ హరికృష్ణ రెడ్డి మొదలగువారు నివాళులర్పించారు.



# భారత సైనికులపై శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలి

– మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ – శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భారత సైనికులకు ఆయురారోగ్యాలు,శత్రువులపై పోరాటం చేసే శక్తి,యుక్తులు ప్రసాదించాలని మదనపల్లె పట్టణంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశామని మదనపల్లె వైఎస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల రక్షణలో నిమగ్నమైన సైనికులకు వారి కుటుంబాలకు మనమంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మదనపల్లె ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. దేశంలో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో భారత సైనికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి శత్రువులతో పోరాడుతున్నారని స్పష్టం చేశారు. యుద్ధంలో అశువులు బాసిన మురళి నాయక్ ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. దేశం ప్రజలు ప్రశాంతంగా వున్నారంటే శత్రువులతో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న సైనికుల త్యాగాలే ఇందుకు నిదర్శనమన్నారు. భారత దేశం ఎంతో శక్తివంతమైనదని,అందుకు భగవంతుడు ఆశీస్సులు ఉంటే మెరుగైన ఫలితాలు వస్తాయనే విశ్వాసంతో పూజలు చేయడం జరిగిందన్నారు. ఈ యుద్ధంలో దేశం ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా, స్వల్పంగానేఆస్తినష్టంఉండాలనిఇందుకుభగవంతుడి ఆశీస్సులు భారత సైన్యానికి భారత ప్రభుత్వానికి మెండుగా ఉండాలని ప్రార్థించి నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలోమున్సిపల్‌వైస్‌చైర్మన్ జింకా చలపతి, శీలం రమేష్,దండుశేఖర్‌రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు, ఈశ్వర్ నాయక్, మల్లికార్జునరెడ్డి,అనంతమునిశేఖర్,మజ్జిగకేశవయాదవ్,పవన్ తేజ, శారదా రెడ్డి,నాగమణితోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మిట్స్ కళాశాలలో ఈఏపీసెట్-2025 నమూనా పరీక్ష

– సర్వం సిద్ధం చేసిన కళాశాల యజమాన్యం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఈఏపీసెట్-2025 ఆన్లైన్ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు,అన్నమయ్య జిల్లా,మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వారు ఆన్లైన్ విధానంలో నమూనా (ఈఏపీసెట్) ప్రాక్టీస్ పరీక్ష - 2025ను విద్యార్థులకు నిర్వహిస్తున్నది. ఈ నెల 11వ తేదీన (ఆదివారం) రోజున నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఆన్లైన్ లో ఈ పరీక్ష విద్యార్థులకు ఏవిధంగా ఉంటుందో,సరి అయిన సమయంలో విద్యార్థులు పరీక్షను ఎలా నిర్దేశించగలరో తెలియుటకు విద్యార్థులకు ఈ సదవకాశాన్ని మిట్స్ కళాశాల వారు ఉచితంగా మే 11వ తేదీన ఉదయం 10 - 1.00 గంట వరకు మరియు మధ్యాహ్నం రెండవ విడత మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు కళాశాల నందు కంప్యూటర్లలో పరీక్షను నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ స్ట్రీమ్ వారికే ఈ అవకాశమని ఇంటర్ రెండవసంవత్సరముపూర్తిచేసుకున్న విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చునని ఆయన అన్నారు. పరీక్షకు హాజర య్యే విద్యార్థులు ఉదయం పరీక్షకు 09:30కు మధ్యాహ్నం పరీక్షకు 01:30కు కళా శాలలోని కంప్యూటర్ బ్లాక్ కు చేరుకోవలసిందిగా ఆయన అన్నారు. విద్యార్థులు చెల్లుబాటు అయ్యే ఐడి ప్రూఫ్ (కళాశాల ఐడి లేదా ఆధార్ కార్డ్) మొబైల్‌ఫోన్లు,స్మార్ట్‌వాచ్‌లు,కాలిక్యులేటర్లు లేదా ఏదైనా ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా హాల్‌లోపలకి తీసుకు రాకూడదన్నారు. విద్యా ర్థులకుబస్సుసౌకర్యంకూడా అందుబాటులో ఉన్నట్లు, రాయచోటి -767 3925825/8340080994,పీలేరు- 9515325229,కదిరి -970 9041393,పుంగనూరు- 8008570681,పలమనేరు-7794 084 884,బి.కొత్తకోట-8008570683,మదనపల్లె-91009732 80/ 9052077706గలనెంబర్లకుసంప్రదించవచ్చునని ఆయన అన్నారు.

# ఉగ్రవాదులను అంతం చేసే శక్తిని భారత సైన్యానికి ప్రసాదించాలి

– ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలి – బిజెపి ఆధ్వర్యంలో శ్రీవరాల ఆంజనేయ స్వామికి ప్రత్యేకపూజలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పెహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతి చర్యగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో శనివారం శ్రీ వరాల ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా బిజెపి కార్యకర్తలు, నాయ కులు కలిసి వరాల ఆంజనేయస్వామికి విశేష పూజలు చేశారు. ఈ పూజల్లో బిజెపి రాజంపేట పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,బిజెపి నాయకులు బర్నేపల్లి రవికుమార్, పూల నాగరాజు,కోసూరి భవాని,మదనపల్లి పట్టణ అధ్యక్షులు మఠం కిరణ్ నాగరాజు, ఆర్ఎంపి అఖిల్,మదనపల్లి రూరల్ అధ్యక్షులు వెంకటరమణా రెడ్డి,వంశీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాక్ ముష్కరులను మట్టుపెట్టే శక్తి,మనోధైర్యం భారత సైనికులకు ప్రసాదించాలని స్వామి వారిని వేడుకొన్నట్లు పేర్కొన్నారు. సైనికులు,వారి కుటుంబ సభ్యులు మనో ధైర్యాన్ని ప్రసాదించి వారందరూ ఆరోగ్యంగా ఉండేటట్టు ఆశీస్సులు అందించాలని ప్రార్థించామన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆపరేషన్ సింధూర్ అద్వితీయ విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు.

# టిడిపి నేతకు నివాళులర్పించిన కూటమినేతలు

– రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్తఅ తికారి కృష్ణ



**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండలంలోని నేకనాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత ఎద్దుల వెంకట నరసయ్య శనివారం తన స్వగృహంలో గుండె నొప్పితో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ, ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య,టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్యలు వెంకట నరసయ్య పార్థివ దేహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా టిడిపి పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేశాన్నారు. మండలంలో టిడిపి సీనియర్ నేతను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి చలపాటి చంద్ర, అవ్వారు రవిశంకర్,దేరంగుల శ్రీకాంత్, పల్లె సుబ్బరాయుడు, వీరనాల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కలలను సాకారం చేయడమే మా సంకల్పం

- నాణ్యమైన విద్యాబోధన,అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి
- ఇంటిని తలపించే హంగులతో ప్రత్యేక వసతి గృహాలు
- శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ నిర్మల్ కుమార్ రెడ్డి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ నిర్మల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలు-2025లో రాష్ట్రస్థాయి ర్యాంకులతోపాటు,అత్యుత్తమ మార్కులు సాధించిన మదనపల్లి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల అద్వితీయ ఫలితాలను సాధిస్తోందన్నారు.విద్యార్థుల క్రమశిక్షణ,పట్టుదల మరియు ఉపాధ్యాయుల కృషి వల్లనే ఇది సాధ్యమవుతోందన్నారు. ముఖ్యంగా ఇటీవలే బాలికలకు అధునాతన వసతి గృహాన్ని నిర్మించామని,ఇది విద్యార్థులు తమ ఇళ్లల్లో ఉండే అనుభూతిని కలిగిస్తుందన్నారు.అదేవిధంగా బాలురు,బాలికలకు వేరువేరుగా హాస్టల్స్ ఉన్నాయన్నారు.హాస్టల్ నందు కేర్ టేకర్స్,ఓ డాక్టర్ అందుబాటులో ఉంటారన్నారు.ఇంటర్మీడియట్-2025 ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకుగాను ఛాయకృష్ణ 984, ముస్కాన్ 973,బైపీసిలో సైదా మరియమ్ 982,ఎంఈసీలో పుతిన్ రెడ్డి 970,సీఈసీలో కరిష్మా 950 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు.అదేవిధంగా సీనియర్ ఎంపీసీలో 950లకుపైగా 30 మంది విద్యార్థులు,900లకుపైగా 20 మంది విద్యార్థులు, బైపీసీలో 900పైగా 8 మంది,సీఈసీలో 900కుపైగా 30 మంది విద్యార్థులు మార్కులు పొందారన్నారు.ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకుగాను సంజన 461,హిమ కిరణ్ 443, చైతన్య 442 బైపీసీలో 440 మార్కులకుగాను ఆయేషా 409,మనోజ్ 409 సీఈసీలో 500 మార్కులకుగాను పూజిత 453,ఆలియా 437,రవితేజ రెడ్డి 437 మార్కులు సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అతి తక్కువ ఫీజులు,సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు సాధించడం గర్వంగా ఉందన్నారు.వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డి,డీన్ పురుషోత్తం, అకాడమిక్ ఇంచార్జ్ శంకర్ యాదవ్ సహాయ,సహకారాలతో కళాశాలను దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నామని,కళాశాల అధ్యాపకులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నారని కొనియాడారు.కావున పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి నిర్ణయం తీసుకుని,వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాలలో చేర్పించాలని,మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

# శ్రీ భుజంగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : బిజెపి రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ భుజంగేశ్వరస్వామి ఆలయంలో భారతదేశ త్రివిధ దళాలు సమన్వయంతో ఇండియన్ ఫోర్స్, ఇండియన్ నేవి, ఇండియన్ ఆర్మీ మన ప్రధాని నరేంద్ర మోడీ కి కోట్లాదిమంది దేశభక్తులకు ఆత్మస్థైర్యాన్ని, మనోధైర్యాన్ని కలిగించి యుద్ధంలో ఉగ్రవాదులను ముష్కరులను అంతమొందించి విజయ దుందుభి మోగించేవిధంగా అనుగ్రహించాలని స్థానిక పట్టణంలో శ్రీ భుజంగేశ్వర స్వామి ఆలయంలో బిజెపి నాయకులు ఐదు మండలాల నుంచి వచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ,ప్రధాన కార్యదర్శి పిండిబోయిన కృష్ణ యాదవ్ ,కన్వీనర్ గడ్డం చంగల్ రాజు, రాష్ట్ర కిసాన్ మోర్చా హార్టికల్చర్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ ,కంబాల శ్రీనివాసులు, మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ , కాళప్పగారి రాము,వాకచ్చర్ల సుబ్బారావు ,దరిశ వెంకటరెడ్డి, అదునుకోటనరసింహస్వామి,సోమేశ్వరప్రసాద్ఆచారి,మంకు రమణయ్య, అలుగంటి దశరథ రామయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నా కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్...

దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ :** నా కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని ఖబర్దార్ అని తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన గతవారం తంబళ్లపల్లెలో కత్తిపోట్లకు గురైన టిడిపి సీనియర్ నాయకుడు కృష్ణమూర్తి కుమారుడు గణేష్ ను ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా అతనిపై జరిగిన దాడి విషయాన్ని విచారించి ఆవేదన వ్యక్తం చేశారు. దాడి విషయంలో పోలీసులు స్పందించిన తీరు బాగాలేదని గణేష్ వివరించగాజయచంద్రారెడ్డివెంటనేజిల్లామంత్రి రాంప్రసాద్‌రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న దాడుల విషయాన్ని కూలంకషంగా వివరించారు. మంత్రి వెంటనే స్పందించి గణేష్ ను ఫోన్లో ఓదార్చి మీకు మీ కుటుం బానికి నాతో పాటు జయచంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గణేష్ పై దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల జోలికి ఎవరైనా వస్తే తగిన మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు. తంబళ్లపల్లె నియోజ కవర్గంలో కొంతమంది అధికారుల పనితీరుపై నాయకులు ఫిర్యాదులు చేయగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల కోసం పనిచేయని అధికారుల అవసరం లేదని వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అధికార యంత్రాంగం సైతం అందుకు అనుగుణంగా సహకరించకపోతే తన దృష్టికి తేవాలని కార్యకర్తలను కోరారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, తరుగు శివారెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, రామచంద్రారెడ్డి, ఆదిరెడ్డి, శివరాం, కేశవరెడ్డి, సోమశేఖర్, దండువారిపల్లి నరసింహులు, సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి, సామి రెడ్డి, జగదీష్, రామాంజులు, శ్రీనివాసులు, మణి ,శివన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక,రాజకీయ రంగాల్లో సేవలకు పి.సురేంద్ర యాదవ్‌కి లభించిన విశిష్ట గౌరవం

- భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ డాక్టరేట్ ప్రదానం
- శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు,కార్యకర్తలు



**కురబలకోట,మేజర్‌న్యూస్** : అటు రాజకీ యాల్లో,సామాజిక సేవా కార్యక్రమాల్లో అన్నమయ్య జిల్లా, కురబల కోట మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు,పివికె ఫౌండేషన్ సభ్యుడు పిల్లింగారి సురేంద్ర యాదవ్ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చు కున్నారు.గడిచిన 20 సంవత్సరాల నుండి వ్యాపార రంగంలో వృద్ధి సాధించడమే కాకు ండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,రాజకీయ రంగంలో సైతం రాణిస్తూ ప్రజల్లో విశేష ప్రాచుర్యం పొందారు.ఆయన సేవలను గుర్తించిన భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారి నుండి హొటల్ ఎ.జె ఇంటర్నేషనల్ బెంగళూరు నందు బిజినెస్ అండ్ సోషల్ సర్వీస్ (వ్యాపారం మరియు సామాజిక సేవ) విభాగంలో శనివారం పి.సురేంద్ర యాదవ్ డాక్టరేట్ అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు హృదయ పూర్వక శుభాభినందనలు తెలియ జేశారు.భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మరెన్నో పుర స్కారాలు అందుకోవాలని అకాంక్షిం చారు. దీనిపై సురేంద్ర యాదవ్ స్పందిస్తూ తనకు డాక్టరేట్ రావడం ఆనం దంగా ఉందన్నారు. రాజకీయంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వ హించడంతనకు ఎంతో మక్కువ అన్నారు. ఈ డాక్టరేట్ తన బాధ్యతను మరింత పెంచిందని,ఇదే స్ఫూర్తి తో భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తనకు డాక్టరేట్ రావడానికి సహకరించిన మిత్రులు ,శ్రేయోభిలాషులు,టిడిపి శ్రేణులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన న్నారు. సురేంద్ర యాదవ్ డాక్టరేట్ అందు కోవడం పట్ల తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి నాయకులు,కార్యకర్తలుహర్షంవ్యక్తం చేశారు. డాక్టరేటుకు ఆయన అన్నివిధాల అర్హుడని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు.

# భాకరాపేటలో నాకాబంది నిర్వహించిన పోలీసులు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలంపెద్దపల్లిగ్రామపంచాయతీలో భాకరాపేట గ్రామంలో జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్,ఆదేశాలమేరకు,శనివారం ఉదయం ఒంటిమిట్టసర్కిల్ఇన్స్పెక్టర్టీబాబు, సిద్ధవటం సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ ఒంటిమిట్ట సర్కిల్ సిబ్బందితో కలిసి, మండలంలోని భాకరాపేట గ్రామంలో చేపట్టిన "కార్డన్ సర్చ్" కార్యక్రమం నిర్వహిం చారు వారు మాట్లాడుతూ భాకరాపేట గ్రామంలో అనుమానాస్పదవ్యక్తుల యొక్క ఇండ్లను వాహనాలను తనిఖీ చేసినారు. గ్రామంలో ప్రజలతో మాట్లాడి అవగాహన కల్పించామని ప్రజలకు గ్రామంలో సమస్యల గురించి, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, దొంగతనాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు ఎలాంటి సమాచారం ఉన్న పోలీసు వారికితెలియపరచండిఅనిఅవేర్నెస్ కల్పించినారుఈకార్యక్రమంలో సిద్ధవటం ఒంటిమిట్ట ఏఎస్సైలుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సెమిస్టర్ ఫలితాలలో ఆదిత్య విద్యార్థుల ప్రభంజనం

- అభినందించిన కళాశాల యాజమాన్యం






**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్** : ఎస్వీ యూనివర్సిటీ శుక్రవారం విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాలలో బి.కొత్తకోట పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బీఎస్సీ లో 100 శాతం మరియు బీకాంలో 86 శాతం ఉత్తర్ణతతో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇందులో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్‌లో జీ.కౌసల్య 90 శాతం మార్కులు బీఎస్సీలో ఎస్.సుబ్రహ్మణ్యం 87.5 శాతం మార్కులు సాధించారు. కామర్స్ సబ్జెక్టులో 6 మందికి, మ్యాథ మాటిక్స్‌లో 4 గురికి స్టాటిస్టిక్స్ సబ్జెక్టులలో ఒక్కరు 100/100 మార్కులు సాధించి సత్తా చాటారని కొనియాడారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ బి.రాజేంద్ర నాయక్ అధ్యాపకులు అభినందించి,భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రైతుల పాలిట గుదిబండలా టమోటా



**కలకడ, మేజర్‌న్యూస్ :** టమోటా సాగు రైతులు పాలిట గుదిబండల మారుతుందా లేకుంటే వారి సాగే వారిని నట్టేట ముంచుతుందా అనే విధంగా కలకడ, గుర్రంకొండ మండలాలలో టమోటా సాగు కొనసాగుతుంది. దుక్కి దున్నినప్పటి నుంచి టమోటా సాగు చేతికే వచ్చేవరకు సన్నకారు రైతుకు 2.5 లక్షల నుంచి పెద్ద రైతుకు 5లక్షల వరకు ఖర్చు అవుతుందని తీరా పంట చేతికి అందిన తర్వాత 15 కేజీల బాక్స్ 30 నుంచి 50 లోపు ధర పలుకుతుందని టమోటా రైతులు వాపోతున్నారు. అయిదారు నెలల నుంచి ఇదే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కలకడ గుర్రంకొండ చిన్న మండెం తదితర మండలాల్లో టమాటా నే ప్రధాన పంటగా పండిస్తున్నారని కనీస ధర లేక సన్నకారు రైతులు వడ్డీకి తెచ్చి పంటలు పండిస్తున్నారని గిట్టుబాటుధరలేకరైతులు వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు టమోటా రైతులపట్ల ప్రభుత్వము ప్రత్యేక దృష్టి సాదిచ్చి గిట్టుబాటు ధర ఇప్పించాలన ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు పంట నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నారు.



# ఆ పాఠశాలలో వంటశాల తీరు మారదా

– అసౌకర్యానికి నిలయంగా చిట్వేల్ జిల్లా పరిషత్ పాఠశాల వంటశాల



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పై విమర్శలు వస్తున్నాయి ఇటీవల ఆ పాఠశాలకు అనుబంధంగా ఏర్పాటు కాబడిన జూనియర్ కాలేజీ ఫలితాలు జిల్లావ్యాప్తంగా చర్చాంసనీయ మయ్యాయి ఆ కాలేజీలో ఒక్కరు మాత్రమే పాస్ కావడంతో అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఏ మేరకు పని చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని ప్రజలు చర్చించుకుంటున్నారు దాదాపు 1400 మంది విద్యార్థులతో జిల్లాలో అతి ముఖ్యమైన పాఠశాల గా పేరుగాంచిన చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసౌకర్యాలకు నిలయంగా మారుతుంది అక్కడ పనిచేస్తున్న వంటశాలను గమనిస్తే సంవత్సరాలు తరబడి అలాగే ఉన్నప్పటికీ కూడా అటు పాఠశాల యాజమాన్యం కానీ ప్రభుత్వం కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శలు వస్తున్నాయి వర్షాకాలం వస్తే చాలు అక్కడ వంట చేయాలంటే పరిస్థితి చాలా దారుణంగా ఉండే ప్రమాదం ఉంది ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోతూ ఉన్నప్పటికీ కూడా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా అటు అధికారులు ఇటు పాఠశాల యాజమాన్యం విఫలమైందనే చెప్పవచ్చు వారు భోజనం చేసే దానికి డైనింగ్ హాల్ లేక ఆ చెట్ల కిందనే ఆరు బయట కూర్చుని భోజనం చేసే పరిస్థితి ఉంది ముఖ్యంగా ఈ పాఠశాలలో చాలామంది విద్యార్థులు సాంఘిక శాస్త్రం ఫెయిల్ కావడానికి కారణాలు ఏంటో అర్థం కావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు ఏది ఏమైనాప్పటికీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనితీరు మెరుగుపరిచే దానికి వంటశాలను పూర్తిగా పక్కా భవనం నిర్మించి విద్యార్థులకు ఇబ్బంది కలిగించ నీ విధంగా ఉండాలని ఆ దిశగా నాయకులు అధికారులుప్రభుత్వముచర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# వీరమరణం పొందిన జవాన్‌కు నివాళులర్పించిన జర్నలిస్టులు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి రాజంపేట పాత్రికేయులు పూలమాలలు వేసి అశ్రునివాళులు అర్పించారు. రాజంపేట ఆర్ అండ్ బి అతిథి గృహంలో అన్నమయ్య ప్రెస్ క్లబ్ సమావేశమైంది. నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన రఘురామరాజు బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రఘు రామరాజు మాట్లాడుతూ వీర జవాన్ మురళీనాయక్ ప్రాణాలు కోల్పోవడం తీరని విషాదమన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి విజయకుమార్, గాడి అశోక్ కుమార్ రెడ్డి, మాడ శ్రీధర్, తుపాకుల సురేష్, కార్తీక్, కర్ణాటమ్ అనిల్ కుమార్, కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి పెయ్యల శివ, తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులను గౌరవించాలి

డాక్టర్లు పర్వాణ ఖానం, దిలీప్

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** చిన్నతనం నుండే తల్లిదండ్రులను గౌరవించేది నేర్చుకోవాలని సుండుపల్లె ప్రభుత్వ వైద్యాధికారులు డా ఫరహానా కాణం దిలీప్ లు పేర్కొన్నారు సుండుపల్లి సెక్టార్ వన్ అంగన్వాడి సెంటర్ నందు తల్లికి వందనం శ్రీ మదర్స్ డే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులను దేవుడు లాగా చూడాలన్నారు సృష్టికి వారు కారణమని వారిని గౌరవించడం మన కర్తవమన్నారు తల్లి యొక్క విశిష్టత గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటరమణ చిన్న సుబ్బరాజు పీహెచ్ఎన్ రాజేశ్వరి ఏఎన్ఎం అంజనమ్మ దుర్గమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అంగన్వాడి కార్యకర్త రజిని ఏఎన్ఎంలు పాల్గొన్నారు




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో శనివారం తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గం చెందిన పలువురు అనారోగ్యానికి గురవడంతో వారి కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చిన ప్రకారం తంబళ్లపల్లె నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం రిలీఫ్ 30 చెక్కులు 40లక్షలు రూపాయలుఆసుపత్రిఖర్చులకోసం ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 13న శ్రీశ్రీశ్రీ ఆరమ్మ తల్లి తిరుణాల మహోత్సవం

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** అమ్మలగన్న అమ్మ, జననాయక పావని, భక్తుల పాలిట కొంగభంగారం, భక్తుల కోరికల నిదర్శనం కల్పవల్లి, సంతాననిచ్చే సంతాన లక్ష్మి అయిన సుండుపల్లి పడమటి వైపున వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఆరెమ్మ తల్లి తిరుణాల స్వస్తిశ్రీ క్రోధనామ సంవత్సరం వైశాఖ మాస పౌర్ణమి అయినా 13వ తేదీ మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని ఆలయ ధర్మకర్త యర్రపు రెడ్డి ఆరం రెడ్డి తెలియజేశారు. మంగళవారం ఉదయం 9 గంటలకు అమ్మవారికి అభిషేకము, పూజలు, తీర్థ ప్రసాదాలు వితరణ, భక్తులు వరుబడటం మొదలుకు కార్యక్రమాలు నిర్వహించబడతాయని, మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న కార్యక్రమం మొదలవుతుందని అలాగే ఈ రాత్రి చాందిని బండ్లు విద్యుదీ పాలం కరణలతో, మేళ తాళాలతో బాణాసంచా పేలులతో చెక్కభజనలతో కన్నులు పండుగ చాందినిబండుతిరుగుతాయనికావున మండల నలమూల ఉన్న భక్తాదులు అమ్మవారి సేవలోపాల్గొనితీర్థప్రసాదాలుస్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ధర్మకర్త యర్రపు రెడ్డి ఆరం రెడ్డి తెలిపారు.

# అంకాలమ్మ తల్లి తృతీయ జాతర ఆహ్వానం

**కలికిరి మేజర్‌న్యూస్:** అంకాలమ్మ తల్లికి తృతీయ జాతర నేటి నుండి అనగా ఆదివారం, సోమవారం, మంగళవారం మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ధర్మకర్త రవికుమార్ అలియాస్ రఘు తెలిపారు. అంకాలమ్మ గుడిలో ఆలయ ధర్మకర్త సంకు రవికుమార్ , మూరే వాండ్లపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో 10వ తేదీ శనివారం ఉదయం 10:30 కు శ్రీ పోతుల రాజు ఊరేగింపు సాయంత్రం ఏడు గంటల నుండి శ్రీ అంకాలమ్మ తల్లి గెరిగలు వారి ఇళ్లలో ప్రాణప్రతిష్ట కార్యక్రమం చేయబడును. 11వ తేదీ ఆదివారం ఉదయం 5 గంటలకు నదీ జలముచే శ్రీ అంకాలమ్మ తల్లి మరియు శ్రీ గంగమ్మ తల్లులకు అభిషేకము జరుగును. తదుపరి గంగమ్మ తల్లికి అంకాలమ్మ తల్లికి వేటను సమర్పించడం జరుగుతుంది. మధ్యాహ్నం 1: 35 నిమిషాల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాత్రి 9 గంటలకు మంగళ వాయిద్యాల మధ్య, బాణా సంచాల నడుమ అమ్మవార్ల గ్రామ ఊరేగింపుజరుగును. 12వ తేదీ సోమవారం ఉదయం 5 గంటలకు నెలకొల్పు కొన్నటువంటి గెరిగలు అమ్మ వారికి సమర్పించడం జరుగుతుంది. తదుపరి 9 గంటలకు అమ్మవారి నిమజ్జన కార్యక్రమం జరుగును. కావున భక్తాదులందరూ ఈకార్యక్రమమునకుహాజరయ్యి అమ్మవారికృపకు పాత్రులు కావాలని కోరారు





# విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664